

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
సోమవారం
21-10-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

ప్రతి ఏటా నాలుగు చోట్ల
డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనలు

అమరావతిలో పది ఎకరాల్లో డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన కేంద్రం -సరస్ ముగింపు కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస వెల్లడి -వరుసగా రెండో ఏడాది డ్వాక్ర బజార్ విజయవంతం -శనివారం వరకు రూ.7.20 కోట్ల విక్రయాలు

విజయనగరం కలెక్టరేట్, అక్టోబరు 20, మేజర్ న్యూస్

మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు తాము తయారు చేసిన హస్తకళాకృతులు, ఉత్పత్తి చేసిన వస్తువులు ఏడాది పొడవునా మార్కెటింగ్ చేసుకొనేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లను సెర్ప్ ద్వారా చేస్తున్నట్టు రాష్ట్ర సెర్ప్, చిన్నమధ్యతరహా పరిశ్రమలు, ఎన్నారై వ్యవహారాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం రాష్ట్రంలో ప్రతి ఏటా నాలుగు చోట్ల అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రదర్శనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. దీనితోపాటు అమరావతిలో పది ఎకరాల్లో శాశ్వత స్థాయిలో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకం, ప్రదర్శన కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తగిన స్థలం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరామని, సి.ఎం. అందుకు అంగీకరించినట్టు చెప్పారు. అఖిలభారత డ్వాక్రా బజార్-2024 సరస్ ముగింపు సందర్భంగా స్థానిక లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డులోని సరస్ ప్రాంగణం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులకు ఇతర ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకొనే ఒక గొప్ప అవకాశాన్ని యీ ప్రదర్శన కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా ప్రజలు వివిధ ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు మంచి మిగతా 2లో

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో
కాసుల కక్కుర్తి..!

అవినీతి సొమ్ములు కోసం పేదోడికి వేధింపులు -ప్రసవానికి రూ.20 వేలు.. కు.ని శస్త్ర చికిత్సకు రూ.10 వేలు -సెక్యూరిటీ సిబ్బంది, ఆశా వర్కర్లే అవినీతికి సూత్రధారులు

గాజువాక, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి ఒకప్పుడు పేదలకు పెన్నిధి. ప్రస్తుతం అవినీతికి కేరాఫ్ అడ్రస్ మారింది. అడిగితే కేసులు, దౌర్జన్యాలు, పట్టించుకునే నాధుడే కరువు, జిల్లాలో కేజీహెచ్ తర్వాత గర్భిణీలు ఎక్కువ మంది చూపిచ్చుకున్న హాస్పిటల్ ఒకప్పుడు అగనంపూడి హాస్పిటల్ అంటే సంజీవిని నేడు అవినీతి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను తుంగలో తొక్కుతూ అవినీతికి ఆజ్యం పోస్తున్నా, వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, ఆశ వర్కర్లు, వీరు నియంత్రించవలసిన

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

విజయనగరం బ్యూరో, మేజర్‌న్యూస్

అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని, అదే విధంగా అక్టోబరు 21 నుండి 31 వరకు పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అక్టోబరు 20న తెలిపారు. శాంతియుత సమాజం కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోవడం వారి త్యాగ నిరతికి నిదర్శనమన్నారు. నేడు మన మధ్య వారు భౌతికంగా లేకపోయినప్పటికీ, వారి త్యాగాలను మరువలేమన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకొంటూ అక్టోబరు 21న జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణంలో గల 'స్మృతి వనం'లో

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించనున్నామన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ స్మృతి పరేడ్ నిర్వహించి, ర్యాలీ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. అక్టోబరు 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ సినిమా థియేటర్లలో పోలీసు ఇమేజ్ను రెట్టింపు చేసే విధంగా గుర్తింపు పొందిన సినిమాలను, వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించేందుకు చర్యలు చేపట్టాలని మిగతా 2లో

విశాఖ కేంద్రంగా అపారమైన ఉపాధి అవకాశాలు

రూ.1.6 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన గంటా

భీమిలి, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

ఆర్థిక రాజధాని విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి మండలంలో రూ.1.6 కోట్లతో చేపట్టనున్న ఉపాధి హామీ పథకం పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం సింగనబందలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐటీ, టూరిజం, విమానయాన రంగాల్లో యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. టీసీఎస్‌లో 10 వేల ఉద్యోగాలు అనేది రాష్ట్ర ప్రభుత్వ విజయమని పేర్కొన్నారు. 2014-19లో రూ.3,800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ఈసారి అంతకు మించిన అభివృద్ధితో మిగతా 2లో

పట్టణ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం : ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

నరసన్నపేట బండి వీధి సిసి రోడ్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. పట్టణ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 1కోటి 22 లక్షల 50 వేల రూపాయల నిధులతో 16 సీసీ రోడ్లు నిర్మించనున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నరసన్నపేట పట్టణ అభివృద్ధికి పార్టీల రహితంగా అందరూ కృషి చేయాలని, సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడం, పట్టణములోని ప్రజలందరికీ త్రాగునీరు అందించడం, తడి చెత్త పొడి చెత్త సేకరించి కాంపోస్టు ఎరువు తయారు చేయడం, పట్టణంలోని రహదారులన్నీ సీసీ రోడ్లుగా నిర్మాణం చేయడం లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుదామని, గ్రామపంచాయతీ అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తే తన వంతు ప్రయత్నం చేసి నరసన్నపేట పట్టణాన్ని మోడల్ పట్టణముగా తీర్చిదిద్దుదామని మిగతా 2లో

గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!

రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? -నాలుగు నెలలకే మహిళా రక్షణ గాలికొదిలేశారు -మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోం -వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్

విశాఖపట్నం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు, ప్రమాదకర స్థాయికి చేరాయని, ఆడపిల్లల ప్రాణాలు గాలిలో దీపంలా ఉన్నాయని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆక్షేపించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం, సీఎం ఉన్నారా? అని ఆమె మండిపడ్డారు. వరసగా అత్యాచార ఘటనలు, దారుణహత్యలు జరుగుతున్నా హెూం మంత్రి కానీ, ఆడపిల్లల రక్షణకు కంకణం కట్టుకున్నానని ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కానీ స్పందించడం లేదని దుయ్యబట్టారు. నాలుగు నెలలకే మహిళల రక్షణను గాలికి వదిలేశారన్న ఎమ్మెల్సీ, దిశ యాప్ ఉండి ఉంటే బద్వేల్‌లో దారుణహత్యకు గురైన బాలిక బ్రతికి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి చేసి, దిశ చట్టాన్ని మిగతా 2లో

పల్లె పండగతో గ్రామాలకు మహర్దశ

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ - రాగోలులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

శ్రీకాకుళం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్:

పల్లె పండగతో పల్లెలకు మహర్దశ రానుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని రాగోలు, గూడెం, వాకలవలస, లంకాం, ఒప్పింగి, సానివాడ గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమపై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేందుకు అందుకు తగ్గ నిధులు కూడా విడుదల చేశామన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల ఆలక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి వారం రోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. ఉపాధి నిధులతో నియోజక వర్గంలో పెద్దఎత్తున మిగతా 2లో

జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాఖపట్నం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం' 2024 అక్టోబరు 21న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.

గిరిజనుల నిర్ణయాలతో..
గిరిజనేతరుల్లో గుబులు!

అరకులోయ, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

గిరిజన నాయకులు, ప్రజా సంఘాల గిరిజన ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల గిరిజన నిర్వాహకులు, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఇటీవల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలు గిరిజనేతరుల్లో గుబులు రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల తర్వాత కొంతమంది రాజకీయ నేతలు, సంఘాలు, సంస్థల ముఖ్యులతో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతుండడం పట్ల గిరిజనేతరులు హడలిపో తున్నారు. గత మూడు దశాబ్దాల కాలంగా ఎవరు తీసుకోని నిర్ణయాలను ప్రస్తుతం కొందరు గిరిజనులు తీసుకుం టుండడంతో గిరిజనేతరులు వణికిపోతున్నారు. నిన్న, మొన్నటి వరకు గిరిజనేతరులతో సమైక్యంగా ఉంటూ కుటుంబ సభ్యులులా కలిసిపోతూ గిరిజన,గిరిజనేతర అనే తారతమ్యం లేకుండా జీవనాన్ని కొనసాగిస్తున్న ఈ ప్రాంతం గిరిజనులు నేడు భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటూ గిరిజనేతరులకు మిగతా 2లో

ప్రతి ఏటా నాలుగు చోట్ల ..

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఏర్పడిందన్నారు. పదిరోజుల ప్రదర్శనలో రూ.7.20 కోట్ల విలువైన ఉత్పత్తుల విక్రయాలు జరగడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు వివిధ ప్రాంతాల నుంచి స్టాల్స్ ఏర్పాటు నిమిత్తం వచ్చిన డ్వాక్రా సంఘాల వారికి మంచి ఆతిథ్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటికో ఔత్సాహిక పారిశ్రామిక వేత్త తయారు కావాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి మాట్లాడుతూ ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త రూపొందాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యానికి తగ్గట్టుగా ఔత్సాహికులు రూపొందడంలో ఈ ప్రదర్శన ఒక మంచి ప్రయత్నమని పేర్కొన్నారు. స్వయంశక్తి సంఘాల సభ్యులు రూపొందించే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడం ముఖ్యమని చెప్పారు. జిల్లాలో ప్రతి ఏటా ఈ తరహా ప్రదర్శనలు నిర్వహించేందుకు మంత్రి చొరవ చూపాలని కోరారు. డ్వాక్రా మహిళలు రూపొందించిన చేతి ఉత్పత్తులు, వస్త్రాలు, హస్తకళాకృతులు వంటి వాటిని కొనుగోలు చేయడం ద్వారా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతి అన్నారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు గత పది రోజుల్లో తమకు కల్పించిన ఆతిథ్యం, వసతుల పట్ల సంతోషం, సంతృప్తి వ్యక్తంచేశారు. ఇక్కడ తాము మంచి వ్యాపారం చేయగలిగామని వారు చెప్పారు. డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన యీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ కూడా పాల్గొన్నారు. ఈ ప్రదర్శన నిర్వహణకు ఆర్థిక సహకారాన్నందించిన నబార్డు డి.జి.ఎం. నాగార్జున, ఎల్.డి.ఎం. రమణమూర్తి, డిసిసిబి సి.ఇ.ఓ ఉమామహేశ్వరరావు, ఇతర బ్యాంకుల అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. ప్రదర్శన నిర్వహణలో సహకరించిన ప్రభుత్వ శాఖల అధికారులకు జ్ఞాపికలు అందజేశారు.

అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత అధికారులు కూడా చోద్యం చూస్తున్నారు. సామా న్యులు గగ్గోలు పెడుతున్న, పట్టించుకున్న నాధుడు లేడు, ఇటీవల కాలంలో, ముగ్గురు శిశువులు చనిపోయినా అడిగే నాధుడే లేడు. ఏం జరుగుతుంది జిల్లా ఉన్నత అధికారులు అలసత్తామ, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లోపించడంతోనే లంచాలు అందరికీ అందు తున్నాయని ఆస్పత్రి సిబ్బంది చెప్పుకుం టున్నారు. ప్రజల ప్రాణాలు పోయిన అడిగే నాధుడు లేడని అగనంపూడి ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యమా, ఎప్పటికైనా ప్రభుత్వ అధికారుల మేల్కొంటారా లేదా ఎంతమంది మహిళల కడుపుకోత తీరితేనే గాని స్పందించరా. ఒకప్పుడు ఉన్న పేరుని ఎందుకు చెడగొడుతున్న అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోలేక పోతున్నారు ఆలోచిం చవలసిన బాధ్యత ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఎందుకు స్పందిం చట్లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు కూడా ఈ అవినీతులు ఏమన్నా భాగస్వామ్యం ఉందా అని పలువురు ఆరోపిస్తు న్నారు. ఏదైనా తల్లి కడుపుకోత తీర్చే ఎంత మనసు ఎవరికీ లేదు, దయచేసి ఏటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, ప్రజలు, ప్రజా సంఘాలు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

విశాఖ కేంద్రంగా అపారమైన ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల మన్ననలు పొందుతానని హామీ ఇచ్చారు. భీమిలి టికెట్ తనకు ఆఖరి నిమిషంలో ప్రకటించడంతో కేవలం 20 రోజులే ప్రచారం చేసినప్పటికీ, ఎంతో అభిమానంతో 92,401 ఓట్ల మెజారిటీ ఇచ్చారని కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని చెప్పారు. అంతకుముందు రూ.50 లక్షలతో తాటితూరులో, రూ. 40 లక్షలతో సింగనబందలో, రూ.50 లక్షలతో లక్ష్మీపురంలో, రూ.20 లక్షలతో టి.నగరంపాలెంలో రిటైనింగ్ గోడ, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, డి.ఎ.ఎన్.రాజు, గంటా నూకరాజు, కొప్పల రమేష్, చందక అప్పలరాజు, శరగడ అప్పారావు, కంది రమణ, ఎంపీడీఓ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. అక్టోబరు 22 నుండి 30 మధ్య జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, విధి నిర్వహణలో మరణించిన పోలీసు అమరవీరుల స్వస్థలాలలను, వారు చదువుకున్న పాఠశాలలను పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శించి, పోలీసుశాఖకు వారు అందించిన సేవలను వివరిస్తామన్నారు. అక్టోబరు 26, 27 తేదీల్లో జిల్లా కేంద్రం మరియు బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజన్లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే వివిధ ఆయుధాలు, టెక్నాలజీ, నేర పరిశోధనలో డాగ్స్‌ను ఏవిధంగా వినియోగిస్తారన్న అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అక్టోబరు 24 నుండి 27 వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోను, జిల్లా కేంద్రంలోను 'రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబరు క్రైం' అన్న అంశం మీద వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామన్నారు. అక్టోబరు 28న పోలీసు కార్యాలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కుటుంబాలు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొని, వైద్య సేవలు పొందవచ్చునన్నారు. అదే విధంగా పోలీసు సిబ్బంది, అధికారులు రక్తదానం చేసి, ప్రమాదాలు, శస్త్ర చికిత్సలకు గాయపడి, అత్యవసర వైద్య చికిత్సకు అవసరమైన రక్తంను సరఫరా చేసేందుకు రక్త నిధులకు అందజేయనున్నామన్నారు. అక్టోబరు 29న జిల్లా వ్యాప్తంగా విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి సబ్ డివిజన్స్ పరిధిలోని కళాశాలలు, పాఠశాల్లో "పోలీసుల త్యాగాలు" అన్న అంశం మీద సెమినార్స్ నిర్వహించనున్నాని జిల్లా ఎస్పీ తెలిపారు. అక్టోబరు 30న ఉదయం జిల్లా కేంద్రంలో ప్రజల్లో జాతీయ సమైఖ్యతను పెంపొందించేందకు 'యూనిటీరన్' నిర్వహిస్తామన్నారు. ఈ యూనిటీ రన్ లో ప్రజలు, యువత, పోలీసులు భాగస్వామ్యులవుతారన్నారు. అదేవిధంగా సాయంత్రం పట్టణంలోని మూడు లాంతర్లు నుండి కోట జంక్షను వరకు 'క్యాండిల్ ర్యాలీ' నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

గాలిలో దీపంలా ఆడపిల్లల ప్రాణాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదింపచేసి, అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు విఘాతం కలిగితే ఊర్కోబోమన్న వరుదు కళ్యాణి.. ప్రజలు, మహిళలతో పోరాడతామని ప్రకటించారు. రాష్ట్రంలో అసలు ఆడపిల్లలు బ్రతకాలా? వద్దా? అన్న సందేహం కలుగుతోందని, అందుకు టీడీపీ కూటమి నాలుగు నెలల దారుణ పాలనలో చోటు చేసుకున్న అనేక ఘటనలు కారణమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెప్పారు. హోమ్ మంత్రి అనిత సొంత నియోజకవర్గంలో ఇద్దరు మహిళలకు బట్టలుడదీసి కొట్టినా స్పందించ లేదని, పక్క నియోజకవర్గంలో బాలిక అదృశ్యమైనా పట్టించుకోలేదని, కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని గుర్తు చేశారు. మాఫియాలా మారి ఎక్కడికక్కడ ఇసుక, మద్యం ద్వారా దోచుకోవడం తప్ప మహిళలు రక్షణ ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు. ఎంతసేపూ జగన్‌గారిని విమర్శించడం, వెకిలిగా మాట్లాడడం తప్ప, హోం మంత్రి చేస్తోంది ఏమీ లేదని, వ్యధి నిర్వహణలో ఆమె దారుణంగా విఫలమయ్యారని వరుదు కళ్యాణి తెలిపారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ వాష్‌రూమ్‌ల్లో హిడెన్ కెమెరాలతో 300 మంది విద్యార్థినిలు ఆందోళన చేసినా పట్టించుకోలేదని, నంద్యాల జిల్లా మచ్చుమర్రిలో అదృశ్యమైన బాలిక మృతదేహం ఇప్పటికీ దొరకలేదని, గుర్తు చేశారు. అసలు తాము మహిళలకు రక్షణ కల్పించగలమా? లేదా? అన్నది కూటమి ప్రభుత్వం తేల్చి చెప్పాలని వరుదు కళ్యాణి కోరారు. వీకెండ్ అయితే చాలు సీఎం, డిప్యూటీ సీఎం విశ్రాంతి కోసం పక్క రాష్ట్రానికి వెళ్లిపోతారని, ఇక్కడ ఏం జరిగినా పట్టించుకోరని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు, బాలికల రక్షణ కోసం దిశ యాప్ రూపొందించడమే కాకుండా, ప్రత్యేకంగా 12 దిశ పోలీస్ స్టేషన్లు, 12 మహిళా కోర్టులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, దిశ పోలీసులకు 900 బైక్‌లు, 168 బొలెరో వాహనాలతో ఒక వ్యవస్థ ఏర్పాటు చేశారని వరుదు కళ్యాణి గుర్తు చేశారు. 12 దిశ పోలీస్‌స్టేషన్లలో డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారని తెలిపారు. దీంతో ఎంతో మంది ఆడపిల్లలను ఆపద నుంచి కాపాడడం జరిగిందన్న ఆమె, కూటమి ప్రభుత్వంలో చివరకు ఒక సీఐ తల్లికి కూడా రక్షణ లేదని గుర్తు చేశారు.

పట్టణ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం : ఎమ్మెల్యే బగ్గు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖరరావు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకుల గొద్దు చిట్టిబాబు, ముద్దాడ బాల భూపాల నాయుడు, వార్డు సభ్యులు గొలివి రామారావు, బోయిన సతీష్, కూటమి నాయకులు ఎంపీడీవో, గ్రామపంచాయతీ అధికారులు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనుల నిర్ణయాలతో..

(మొదటి పేజీ తరువాయి)

కంటిమీద కునుకు లేకుండా చేస్తు న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులకు పైగా కావస్తున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గిరిజనులు తీసుకుంటున్న వ్యతిరేక నిర్ణయాలు ఇక్కడ చర్చాంశనీయంగా మారాయి. అరకులోయ పర్యాటక కేంద్రం పరిసరాల్లో గిరిజనేతరుల అక్రమ నిర్మా ణాలపై, ఫుట్ పాత్‌ల ఆక్రమణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన నాయ కులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కలిసి ఎక్కడికక్కడ నిర్మాణాలను నిలుపుదల చేయిస్తున్నారు. అంతేకాకుండా కొత్తగా గిరిజనేతరులు ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చూస్తూ ఊరు కోబోమని వారు హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా ఆక్రమణలు జరిపి నిర్మాణాలు సాగిస్తే కూల్చివేస్తామని స్పష్టం చేస్తున్నారు. పక్కా కట్టడాలే కాకుండా అరకులోయ మండల కేంద్రంలో ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు సాగిస్తున్న వారిని కూడా గిరిజనులు విడిచిపెట్టలేదు. స్వయంగా గిరిజన నాయకులే ఫుట్ పాత్ వ్యాపారుల వద్దకు వెళ్లి తక్షణమే వ్యాపార సముదా యాలు తొలగించాలని హెచ్చరించడం కూడా జరిగింది. దీంతో ఫుట్ పాత్ వ్యాపారులు తమ జీవనం కొనసాగించడం ఎలా? అంటూ తలలు పట్టు కుంటున్నారు. ఫుట్ పాత్లపై వ్యాపారాలు కొనసాగించడం వల్ల పర్యాట కులు, పాదచారులు అనేక అగచాట్లు పడుతున్నారని గిరిజన నాయకుల దృష్టికి పలువురు తీసుకెళ్లడంతో వారంతా ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఇటువంటి నిర్ణయాలే కాకుండా స్థానిక గిరిజన నాయకులు ముందు ముందు ఎటువంటి నిర్ణయాలు తీసుకుం టారోనని గిరిజనేతరులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై కొంతమంది గిరిజనేతరులు రహస్యంగా, ప్రత్యేకంగా సమావేశమై పలువురు గిరిజన నాయకుల వద్దకు వెళ్లి తమ గోడును వినిపించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. మరి గిరిజన నాయకులు గిరిజనేతరుల గోడు పట్టించుకుంటారో లేక తమదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటూ గుబులు రేపుతుంటారో వేచి చూడాల్సిందే మరి.

పల్లె పండగతో గ్రామాలకు మహర్ధశ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్య మంత్రి పవణ్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీఓలు, అధికారులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు దుర్మరణం

నరసన్నపేట అక్టోబర్ 20 మేజర్ న్యూస్

నరసన్నపేట 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలాకి మండలం జిల్లేడుమాకి వలస గ్రామానికి చెందిన ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. శ్రీకాకుళం పట్టణంలో జరిగిన ఒక శుభకార్యానికి హాజరై ద్విచక్ర వాహనంపై నక్క రామారావు (45), అదే గ్రామానికి చెందిన తీయల భవ్యశ్రీ (16) నరసన్నపేట వైపు వస్తుండగా జాతీయ రహదారి సత్యవరం జంక్షన్ సమీపంలో వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఈడ్చు కుంటూ కొంత దూరం వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన ఇరువురు సంఘటన స్థలంలోని మరణించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్, క్లీనర్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభిజిత్ లే ఆప్ ఎత్తివేయాలి : సీఐటీయూ

అచ్యుతాపురం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన అచ్చుతాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కోండ్రపు. సోమనాయుడు మాట్లాడుతూ అభిజిత్ యాజమాన్యం కార్మికులు వారం రోజులుగా పోరాటం నిర్వహిస్తున్న కనీసం పట్టించుకోవడంలేదని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు కార్మిక చట్టాలు ఉల్లం ఘించిన యాజమాన్యంపై చర్యలు తీసుకొని కార్మికులకు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్, కార్మికుల రక్షణ, ఉద్యోగ భద్రత అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా యాజమాన్యం లే ఆఫ్ ప్రకటించిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అజిత్ కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్ర

పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధి -పలు గ్రామాల్లో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

అచ్చుతాపురం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

రామన్నపాలెంలో పల్లే పండగ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ రూ.20 లక్షల నిధులతో సిసి రోడ్డు రాజాం దోసూరు గ్రామాల్లో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలబెడతామని అచ్యుతాపురం మండలంలో ఎమ్మెల్యే ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతి రావు అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్చుతాపురం మండలంలో మండలంలో ఉపాధి హామీ పథకం కింద రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న అయిదు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జాడే ప్రజలు మర్చిపోయారని పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ.15 లక్షల చొప్పున రెండు సీసీ రోడ్లు, కోరాడలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, బీఆర్ రామన్నపాలెం దోసూరు రాజాం గ్రామాల్లో రూ.15 లక్షల చొప్పున ఖర్చుతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. జనసేన టిడిపి బిజెపి, ఎంపీడీఓ ఎం.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హరిపురం హైస్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



హై స్కూల్ పిడి ధర్మ రెడ్డి రాజు

అచ్యుతాపురం, అక్టోబరు 20, మేజర్‌న్యూస్

మండలంలో హరిపాలెం హై స్కూల్ చెందిన విద్యార్థిని జి జి బాల శ్రీ ఉమ్మడి విశాఖ జిల్లా తరపున రాష్ట్రస్థాయి వాలీబాల్ పోర్టుకు ఎంపికైందని హరిపాలెం ఉన్నత పాఠశాల పీడి ధర్మరాజు తెలిపారు బాలశ్రీ హరిపాలెం 100 పాఠశాలలో పెద్ద దర్గా చదువుతుందని సబ్బవరం మండలం పెద్ద గుమ్ములూరులో జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 202425 ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచడంతో ఆమె రాష్ట్ర స్థాయికి ఎంపికైందని పి డి రాజు తెలిపారు

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు వైసిపి పార్టీని వీడి జనసేనలో జాయినింగ్

అచ్యుతాపురం, అక్టోబరు 20, మేజర్‌న్యూస్

అచ్యుతాపురం ఎస్‌బిటిఎల్‌లో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ సమక్షంలో రాంబిల్లి మండలం కొత్తపేట గ్రామం నుండి వైసిపి పార్టీ నుండి జనసేనలోకి మాదేం రాజబాబు, బొడ్డు నారాయణరావు, మాదం అయ్యప్ప, బొడ్డు ప్రసాద్, జల్లి అప్పల రెడ్డి, జోరెగల రాంబాబు లకు ఎమ్మెల్యే కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పప్పల నూకన ధర, రఘు బాబు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కదగల పైడిరాజు, సీనియర్ నాయకులు ధర్మాల సత్యనారాయణ, ధర్మాల పైడి రెడ్డి , అప్పల రెడ్డి, బ్రహ్మాజీ, ధర్మాల గోవింద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి సేవ పీఠం చౌడపల్లిలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

అచ్చుతాపురం, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

మండలం చాక్ అవుతుందిగ్రామంలో గల శ్రీ సీతారాముల ఆలయంలో అయ్యప్ప స్వామి సేవ పీఠంలో శుక్రవారం గురుస్వాములు ఎల్ మోహన్ రావు కాక అవతారం. పెంకె నరసింహ రావు ఆధ్వర్యంలో మండల దీక్షకు సుమారు 13 మంది అయ్యప్ప మాలాధారణ వేసుకుని 41రోజులు దీక్ష చేయనున్నారు. శుక్రవారం రాత్రి గురు స్వాములు గణపతి పూజతో ప్రారంభించి హరిహర సుతిని అయ్యప్ప స్వామి శరణు ఘోషతో పీఠాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా గురుస్వాముల పర్యవేక్షణలో 41 రోజులు దీక్ష చేపడుతున్నారు. మొదటి రోజు కావడంతో కన్నె స్వాములకు మాలాధారంలో తీసుకోవలసిన నియమ నిబంధనలను వారికి గురు స్వాములు రావట్లేదు మోహన్ బాబు కాకి అవతారం పెంకె నర్సింగ్ రావు వివ రించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా స్వామి వారికి పూజలు అభిషేకా లు నిర్వహిస్తున్నట్లు గురు స్వాములు తెలియజేశారు. పీఠం స్వాములు దాసరి చెన్నారావు, ప్రగడ అప్పారావ. కేశ్రీను, మరికొంతమంది స్వాములు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన : డా.రాజు

కొత్తవలస, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

మండలంలోని తుమ్ముకా పల్లి పంచాయతీ పరిధిలో గల వడ్డీపేట గ్రామంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో సాయి వెంకటేశ్వర హాస్పటల్ వైద్యులు డాక్టర్ రాజు మేతృత్వంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసిశారు.ఒడ్డుపేట పరిసర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు, జలుబు, దగ్గులు కీళ్ల నొప్పులుతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ అందరూ కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, వేడి, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, అన్నారు అనంతరం డాక్టర్ రాజు మేతృత్వంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొన్ని మొక్కలను నాటారు ఉచిత వైద్య సేవలు అందించిన భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి వారు అందించిన సేవలకు పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సాయి వెంకటేశ్వర హాస్పిటల్ వైద్యులు రాజు. ఏఎన్ఎంలు స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు అమర వీరులు వీరే..

విజయనగరం బ్యూరో, అక్టోబర్ 20, మేజర్‌న్యూస్

శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడే వీర జవానులు, దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసు బలగాలు దేశానికి విస్తృతమైన సేవలందిస్తున్నాయి. 1959 అక్టోబరు 21న హిమాలయాల్లోని ఆక్సాయి చిన్ అనే ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న 10మంది సీఆర్పీఎఫ్ వానులను శత్రు దేశ సైనికులు హతమార్చాయి. అప్పటి నుండి దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులను స్మరించుకొంటూ ప్రతీ సంవత్సరం అక్టోబరు 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకొంటున్నాము. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వుంది. అయిన్పటికీ, పోలీసులు విధి నిర్వహణలో రాజీలేని పోరాటాలరు జరిపి తీవ్రవాద చర్యలను ఎదిరించడంలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను కీలకమైన పాత్రను పోషిస్తూనే ఉన్నారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఇప్పటి వరకు తీవ్రవాద ప్రతీకార దాడులలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసులు నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా, పోలీసుశాఖకు వారు చేసిన సేవలు శ్లాఘనీయం.

కీ.శే.లు ముద్దాడ గాంధీ..

ముద్దాడ గాంధీ గారు తే. 22-06-1962 దిన విశాఖపట్నంలో జన్మించారు. ఆంధ్రా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషను పూర్తి చేసారు. పోలీసుశాఖలో రిజర్వు సబ్ ఇన్స్పెక్టరుగా 1985లో ఉద్యోగంలో ప్రవేశించారు. అనంతరం, ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం అనతి కాలంలోనే 1991లో సివిల్ విభాగానికి కన్వర్షన్ గా బదిలీ చేసింది. శ్రీమతి మనోరంజని ని వివాహం చేసుకున్న ముద్దాడ గాంధీ గారికి కుమార్తె పూజా, కుమారుడు అఖిల్ అనే ఇద్దరు పిల్లలు కలరు. గాంధీ విజయనగరం జిల్లా కొమరాడ పోలీసు స్టేషనులో సబ్ ఇన్స్ పెక్టరుగా బాధ్యతలు నిర్వహించే సమయంలో కొమ రాడ మండలం కొప్పడంగి అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు సమావేశమవుతున్నారన్న కీలక సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకు అందించారు. వీరు అందించిన సమాచారంతో తే. 08-08-1998 దిన కూంబింగు ఆపరేషన్ చేపట్టిన పోలీసులు మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులను అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, మావోయిస్టులు పోలీసు బృందాలపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ 9మంది అగ్ర నాయకులను కోల్పోయింది. ఈ సంఘటన తరువాత మావోయిస్టులు ప్రతీకారం తీర్చుకొనేందుకు ముద్దాడ గాంధీ ని లక్ష్యంగా ఎంచుకొన్నారు. తరువాత కొద్ది కాలానికి గాంధీ సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టరుగా బాధ్యతలు చేపట్టారు. తే. 28-09-2001 ది సాలూరు న్యాయ స్థానంలో ఒక కేసుకు సంబంధించి సాక్ష్యం చెప్పేందుకు వెళ్ళిన గాంధీ ప

రాజీ లేని విప్లవ యోధుడు గద్దర్ : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

విప్లవ ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేసిన గద్దర్ ను అభ్యుదయ వాదులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ బహుజన కళామండలి ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం టీ.ఎల్.ఎన్. సభా హాల్ లో ఆదివారం జరిగిన "ప్రజా యుద్ధనౌక గద్దర్ యాదిలో" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గద్దర్ పాటల శైలి జన బాహుళ్యానికి ఎంతో చేరువైందని పేర్కొన్నారు. జీవితమంతా సమాజహితాన్ని కోరుకున్న గద్దర్ ను ఆదర్శంగా తీసుకుని అనేకమంది అభినవ గద్దర్ లు వచ్చారన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న దేవీశ్రీ వంటి కొత్త తరాన్ని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరసింహారావు, జాన్, ప్రేమానందం, ఎన్.విజయ్ మోహన్, గద్దర్ కుమార్తె వెన్నెల, టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన

చీపురుపల్లి అక్టోబర్ 20 మేజర్ న్యూస్:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కంపోనెట్ వర్క్స్ లో భాగంగా పట్టణంలో గవిడి వీధి లో సుమారు రూ.20లక్షల తో మంజూరు అయిన సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీషలు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రూ.1.15 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులు కేంద్రం చీపురుపల్లి మేజర్ పంచాయతీ కి మంజూరు చేసిందని, ఈ పనులు సర్పంచ్ ఆధ్వర్యంలో పూర్తి చేస్తామన్నారు. మేజర్ పంచాయతీ లో గ్రామ సభ ద్వారా సుమారు 80 వరకు పనులు గుర్తించి గ్రామసభ ద్వారా పంచాయతీ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించామని అయితే సుమారు 17 పనులకు రూ.1.15 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ జడ్పీటిసి మీసాల వరహాలనాయుడు, వైసీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీ, ఇప్పిలి గోవింద, గిరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, గవిడి సురేష్, కర్ణపు ఆది, బలగ రమేష్, అంబటి లోకేష్, మీసాల సాయి, మీసాల రామారావు, పీతల మురళి, ప్రభాత్ కుమార్, నాగచైతన్య, వెంకీ, సత్యం, డబ్బాడ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి ఝాన్సి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చుతాపురం హై స్కూలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

తోటి విద్యార్థులకు చేయూత

అచ్చుతాపురం అక్టోబర్ 28 మేజర్ న్యూస్

అచ్యుతాపురం జడ్పీహెచ్ స్కూల్లో 2003-2004కు సంబంధించిన బ్యాచ్ విద్యార్థులు తమతో చదువుకున్న తోటి విద్యార్థులకు చేయూతన అందించారు.2003-2004 బ్యాచ్‌లో చొప్పా బాలకృష్ణ,మరియు అల్లు సంధ్యారాణి అనే విద్యార్థులు వేరు వేరు కారణాలతో మరణించారు.అందుకు తోటి విద్యార్థులు అందరూ కలిసి తమకు తోచినంత సహాయం చేసి కొంత డబ్బును సమకూర్చారు.అందరూ కూర్చుని మాట్లాడుకుని చనిపోయిన విద్యార్థుల పిల్లలు పేరు మీద ఫిక్సిడ్ డిపాజిట్లు చేయాలనే ఆలోచన చేశారు.అందులో భాగంగానే విద్యార్థులు అంతా కలిసి మరణించిన విద్యార్థుల పిల్లలను ఆదివారం స్థానిక జడ్పీహెచ్ హై స్కూల్ కి రప్పించి వారి పేరు మీద వేసిన ఫిక్స్ డిపాజిట్ బాండ్లను వారికి అందించారు. చొప్ప బాలకృష్ణ పిల్లలకు 50వేల రూపాయలు, అల్లు సంధ్యారాణి పిల్లలకు 25 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో 2003 2004 బ్యాచ్కు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

శారదా పీఠం భూములపై నీలి జెండా పాతిన విదసం ఐక్యవేదిక

విధసం పోరాట ఫలితంగా భూకేటాయింపుల రద్దు నిర్ణయింపై హర్షం - ప్రభుత్వం వెంటనే భూములు స్వాధీనం చేసుకోవాలి

నర్సీపట్నం, అక్టోబర్ 20, మేజర్న్యూస్

భీమిలి లో శారదాపీఠం భూములను వెనక్కి తీసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయం పై విదసం ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేస్తూ త్వరిత గతిన ప్రక్రియ పూర్తిచేయాలని విదసం ఐక్య వేదిక ప్రభుత్వాన్ని కోరింది. గత ఎన్నో రోజులుగా శారదా పీఠానికి కేటాయించిన భూములను రద్దుచేసి పేద బడుగు బలహీన వర్గాలకు కేటాయించాలని చేసిన పోరాట ఫలితమే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం భూమిని రద్దు చేసిందని డా.బూసి వెంకటరావు తెలిపారు. విధసం ఐక్యవేదిక సభ్యులు నేతృత్వంలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పరిశీలించి కొండపై నీలి జెండా ఎగురవేసి తక్షణమే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భగా వెంకట రావు మాట్లాడుతూ స్వరూపానంద స్వామి జగన్ గెలుపు కోసం యాగం చేసినందుకు క్విడ్ ప్రో కో పద్ధతిలో వందల కోట్లు విలువైన భూములు కేవలం 15 లక్షలకు కట్టబెట్టారని విమర్శించారు. దీనిపై రెవిన్యూ కార్యదర్శి రామ్ ప్రకాష్ సిసోడియా కు విదసం ఇచ్చిన పిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో విచారణ కు ఆదేశించారని ఈ నివేదికలో స్థానిక రెవిన్యూ అధికారులు వాస్తవాలు మరిగున పరిచి మార్కెట్ ధర భూములు కేటాయించినట్లు రాశారని దీనిపై సంబధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూములు ప్రజా ప్రయోజనార్థం, ఎస్సీ ఎస్టీ విద్యార్థుకు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈతల పాక సుజాత, సోడదాసి సుధాకర్, జాజి ఓంకార్, బూల భాస్కర రావు, గుడివాడ ప్రసాద్, బల్ల కుమార్, రవి సంతోష్, మూర మహేశ్, ముళం పాక అఖిల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

గోస్తని నదిపై బ్రిడ్జి పనులు ప్రారంభించాలని లోకేష్‌కు వినతి

భీమునిపట్నం, అక్టోబర్ 20, మేజర్న్యూస్

పెండింగ్‌లో ఉన్న భీమిలి మండలం, టి.నగరపాలెము పంచాయతీ గోస్తనీ నదిపై బ్రిడ్జి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభం కాలేదు, దీవిస్ కంపెనీ సి.ఎస్. ఆర్.ఫండ్స్‌తో మూడు కోట్ల రూపాయల టెండర్ వేసి, భూమి పూజ జరిగింది. ప్రభుత్వము మారగానే పనులు ఆపేసారు. మా సమస్యను పరిష్కారం చేయాలని ఐటీ శాఖ మంత్రి వర్యులు, విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబుకి వినతి పత్రం గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పల్ల రామారావు, తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దువ్వి సురేష్,పంచాయతీ బోర్డు మెంబర్ పూసర్ల రామారావు యాదవ్, మాజీ మెంబర్ పల్ల పోతురాజు, తెలుగు దేశం పార్టీ యువ నాయి కుడు కోరాడ రామకృష్ణ, పోతిన సాయి కుమార్ తెలుగు యువత ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

సంగివలస మూడు గుళ్లో భారీ అన్నదానం

తగరపువలస, అక్టోబర్ 20, మేజర్న్యూస్

జీవీఎంసీ పరిధి సంగివలస మూడు గుళ్లో దేవీ నవరాత్రులు పురస్కరించుకొని ఆదివారం భారీ అన్నదానం జరిగింది. దేవాలయం ఈ. ఓ.రాజ గోపాల రెడ్డి, సిబ్బంది కోరాడ శ్రీనివాస్ ఈ అన్నదానాన్ని ప్రారంభించారు. సుమారు 4000 మంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరించారు.

పది ఇంటర్ ఓపెన్ స్కూలు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ

మండల కో-ఆర్డినేటర్ కోట్ల యల్లం నాయుడు

మెరకముడిదాం, అక్టోబరు 20, మేజర్న్యూస్

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం అమరావతి వారి ఆదేశాలను అనుసరించి, జిల్లా విద్యాశాఖధికారి వారి సూచనల మేరకు 2024- 2025 సంవత్సరములకు గాను 10వ తరగతి ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మండల ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల. యల్లం నాయుడు ప్రకటనలో తెలియ చేశారు.10వ తరగతి లో ప్రవేశం పొంద గోరే విద్యార్థులు 31-8-24 నాటికి 14 సంవత్సరములు వయస్సు కలవారై ఉండాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తు చేయు 10వ తరగతి విద్యార్థులు టి. సి, రికార్డు సీటు, విద్యార్థి ఆధార్ కార్డుతో పాటు, తల్లి/దండ్రుల ఆధార్ కార్డులు జతపరచాలన్నారు. www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అయితే కుల దృవీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. దివ్యాంగులు అయితే ఎటువంటి అర్హతలు అవసరం లేదని, జనన ధ్రువీకరణ పత్రముతో పాటు చదవడం రాయడం వచ్చినని డిక్ల రేషన్ ఫారంతో నేరుగా 10వ తరగతిలో అడ్మిషన్లు పొందుటకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్ ప్రవేశాల కొరకు విద్యార్థి10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలన్నారు సర్టిఫికెట్‌తో పాటు అభ్యర్థి ఆధార్, తల్లిదండ్రులు ఆధార్ కార్డులు జత చేయాలన్నారు అలాగే దివ్యాంగులు వైద్య ధ్రువీకరణ పత్రం జత చెస్తే సరిపోతుందని అన్నారు. ప్రవేశాలు పొందగోరే వారు 94405 18822కు నేరుగా సంప్రదించాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

39వ వార్డు అన్న ప్రసాద వితరణలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 39వార్డు చిలకపేట, లక్ష్మీ టాకీస్ యువకులు, మహిళలు ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. భగవంతునికి భక్తులకి సేవ చేయడం ఆత్మసంతృప్తి నిస్తుందన్నారు. నిర్వాహకులు శ్రీ దుర్గా అమ్మవారికి నవరాత్రులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. వారికి తన వంతు సాయంగా ఈ అన్నదానానికి రూ.15,000లు విరాళం అందజేశామని చెప్పారు. శ్రీ దుర్గాదేవి అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరికీ చేసే ప్రతి పనిలో విజయం సిద్ధించాలని ఆకాంక్షించారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు కష్టాల నుండి గట్టెక్కాలని కోరారు. ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలని, మళ్లీ రామరాజ్యం అమ్మవారి కృపతో వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్ మరియు కమిటీ సభ్యులు ఆదినారాయణ, ఆదిలక్ష్మి రాజేష్ , ధనరాజు, అప్పలరాజు, గంగిరి నూకరాజు, వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు, ఆకుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మూడు కోట్ల ప్రభుత్వ స్థలం కబ్జా

అనంతపురం, అక్టోబర్ 20, మేజర్న్యూస్

ఆనందపురం మండలం రామవరం పంచాయతీ లోగల జీఎస్ అగ్రహారం నందు సర్వే నెంబర్ 121 లో అక్రమ కట్టడాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది వివరాల్లోకి వెళితే జెఎస్ అగ్రహారం రామ కొండ సర్వే నంబర్ 121లో పోరంబోకు కొండపై కొందరు నాయకులు ప్రభుత్వ పెద్దలు అండతో ఇస్తానుసారంగా కోర్టులో కేసులు నడుస్తున్న అవి పట్టించుకోకుండా అక్రమంగ సుమారు 70 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని గృహ నిర్మాణాలు చేపట్టారు రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అటువైపు కన్నెత్తి చూడని అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఈ కట్టడాలను నిలుపుదల చేస్తారని గ్రామస్తులు కోరుచున్నారు

పోరాటాల ఉద్యమ నేత ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

నర్సీపట్నం, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా సంస్మరణ కార్యక్రమాన్ని నర్సీపట్నంలో ఆదివారం నిర్వహించారు. బీఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 90 శాతం అంగవైకల్యం కలిగి ఉండి, చక్రాల కుర్చీకే పరిమితమైన ప్రొఫెసర్ సాయిబాబా చేయని నేరానికి అతి కఠోరమైన అండా సెల్ జైలులో బంధించి ప్రభుత్వం సుమారు పది సంవత్సరాలు ప్రత్యక్ష నరకం చూపించిందన్నారు. క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ మరణించిన తన కన్నతల్లి కడచూపుకి కూడా నోచుకోకుండా చేశారన్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో నిర్దోషిగా బయటకు రాడానికి ఆయన చేసిన పోరాట పటిమ ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి విజయ కుమార్, ఎంఈఓ తలుపులు, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఎస్ ధనార్జున్, టీచర్స్ యూనియన్ ఎం చిట్టియ్య, సిహెచ్ అప్పలనాయుడు, పొంతులుబాబు, ధర్మరాజు, ఆనంద్, దేముడు, సూరిబాబు, సత్యనారాయణ, అక్షయ రాయ్, ప్రసాద్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం పట్టణ సీఐగా గోవిందరావు నేడు బాధ్యతలు స్వీకారం

నర్సీపట్నం, అక్టోబర్ 20, మేజర్న్యూస్

గతంలో నర్సీపట్నం డివిజన్లో పలు పోలీస్ స్టేషన్లో పనిచేసిన జి గోవిందరావు మంచి పోలీస్ అధికారిగా ఇంటిలిజెన్సీలో ప్రభుత్వానికి మంచి సేవలు అందించి అధికారుల నుంచి ఉత్తమ ప్రశంసలు పొందిన వ్యక్తిగా పలు కీలకమైన కేసులను చాకచక్యంగా పరిష్కారం చేసిన పోలీస్ అధికారిగా అధికారులు నాయకులు వద్ద మంచి పేరుపొంది నేడు నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జి.గోవిందరావు బాధ్యతలు చేపట్టమన్నారు. విశాఖ డిఐజి.గోపీనాథ్ జెట్టి నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్గ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గోవిందరావు విశాఖపట్నం కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఈయన నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, పరవాడ పోలీస్ స్టేషన్లలోనూ, నర్సీపట్నం, ఎలమంచిలి ఇంటిలిజెన్స్ విభాగంలోనూ ఎస్ఐగా విధులు నిర్వహించారు. కాగా నర్సీపట్నం పట్టణ సీఐగా గోవిందరావు నియామకం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పల్లె పండగ

దేవరాపల్లి గ్రామసభలో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు -గ్రామాల్లో ఘనంగా ప్రారంభమైన పంచాయితీ వారోత్సవాలు

దేవరాపల్లి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

గ్రామాలలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వాలాబు, దేవరాపల్లి, నాగయ్యపేట, కాశీపురం గ్రామాలలో చేపట్టబోతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. జిల్లాలో వెనకబడిన మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ఇప్పటికే ఎస్ఇజెడ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీలు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అన్నారు. ప్రజలకు ఏం కావాలో గుర్తించి వాటిని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తామన్నారు. రైవాడ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్,మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తిలను మండలంలో వివిధ గ్రామాల కూటమి శ్రేణులు ఘనంగా గజమాలతో సత్కరించారు.మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, రైతులకు కోల్డ్ స్టోరేజ్, రైవాడ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, తదితర సమస్యలను ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వారు సానుకూలంగా స్పందిస్తూ దశలవారీగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ పివిఎస్ఎన్ మాధవ్, మాడుగుల టిడిపి ఇన్చార్జ్ పివిజి కుమార్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్రబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ,శరకాన సూర్యనారాయణ, పోతల పాత్రు నాయుడు,చల్లా నానాజీ, పెద్దాడ వెంకటరమణ, కొమర బాబురావు, మొల్లి కృష్ణమూర్తి, చల్లా తాతీయ్యలు, కర్రి నాయుడు, సర్పంచ్ లు సబ్బవరపు పెంటమ్మ, ఆదిరెడ్డి వరలక్ష్మి, పోడెల వెంకటలక్ష్మి, కర్రీ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వాలాబు సమస్యలపై ఎమ్మెల్యే బండారుకు వినతి

దేవరాపల్లి, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

వాలాబు పంచాయతీ పరిధిలో ఉన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి స్థానిక సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి, బుజ్జి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దేవరాపల్లి నుంచి వాలాబు రోడ్డు నిర్మాణం చేయాలని, దేవరాపల్లి నుంచి వాలాబుకు బస్సు సౌకర్యం కల్పించాలని, నగరంపాలెంలో అసంపూర్తిగా ఉన్న జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలని, మైదాన ప్రాంతం గిరిజనులను ఐదో షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ ఎమ్మెల్యే బండారుకు వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలోని వాలాబు పంచాయతీలో ఆదివారం పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి పాల్గొని పంచాయతీకి ఉపాధి హామీ పనులు నుంచి మంజూరైన రూ.9 కోట్లకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ పోడేల వెంకటలక్ష్మి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం. సన్యాసిరావు,పి.కృష్ణ, జనార్దనరావు, టి. శ్రీరామ్ పాల్గొన్నారు.

నవంబర్ 15న శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలు

తగరపువలస, అక్టోబర్ 20, మేజర్ న్యూస్

నవంబర్ 15 కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆ రోజున భీమునిపట్నం బీచ్‌లో శ్రీ శ్రీ శ్రీ రాధా క్రిష్ణ మందిరం వద్ద రాధాకృష్ణ మహోత్సవములు జరపడానికి యాదవ సంఘం నాయకులు, పెద్దలు నిర్ణయించారు. ఆదివారం జీవీఎంసీ 2వ వార్డు సంగివలస లోని అక్కరమాని వెంకట్రావు ఇంటి వద్ద అన్ని గ్రామాల్లో వున్నా యాదవ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉత్సవం నిర్వహణకు నాయకులు, పెద్దలు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. యాదవ సంఘం నాయకులు మొల్లి లక్ష్మణరావు ,గుడ్డాల ఎల్లయ్య, అక్కరమాని రాము నాయుడు, పల్ల వెంకట్రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, యాదవ సంఘం సంఘం నాయకులు హాజరైనారు.